జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్గొండ
సూర్యపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 02 అక్టోబర్ 2026 పేజీలు:15





## తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో సముచిత గౌరవం

- నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

**హాలియా,అక్టోబర్1(ప్రజా జ్యోతి):**
తెలంగాణ సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత గౌరవం అందిస్తోందని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి పేర్కొన్నారు. వివరాలు 2లో

# పట్టభద్రుల ఓటుతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి



- ఆరు గ్యారెంటీలు.. 420 హామీల అమలులో కాంగ్రెస్ విఫలం
- ప్రతి మండలంలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ఓటరు నమోదు పూర్తి చేస్తాం
- బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో
- మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్

**తుంగతుర్తి(తిరుమలగిరి), అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి):**
వరంగల్‌ఖమ్మంనల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకుని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గురువారం తిరుమలగిరి పట్టణంలో తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ, ఫామ్-18 దరఖాస్తుల స్వీకరణ, గ్రామాల వారీగా ఓటర్లను చేర్పించే విధానం, ఎన్నికల కార్యాచరణపై నాయకులతో చర్చించారు.
వివరాలు 2లో

## 'మన పట్టణం - మన బాధ్యత' అంటూ.... అధికారులు, ప్రజాప్రతినిధుల శ్రమధానం







**మిర్యాలగూడ,అక్టోబర్ 01,(ప్రజాజ్యోతి)**
మన పట్టణం - మన బాధ్యత అంటూ అధికారులు, ప్రజా ప్రతినిధులు నడుం బిగించి శ్రమదానం కోసం కదిలారు. పట్టణంలోని రోడ్లన్నీటిని పరిశుభ్రంగా ఊడ్చుతూ పరిసరాల పారిశుధ్యం పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. గాంధీ జయంతి ఉత్సవాలలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పిలుపుమేరకు 'స్వచ్ఛతాహి సేవ' కార్యక్రమాన్ని మిర్యాలగూడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం రాజీవ్ చౌక్ నుండి గాంధీ విగ్రహం వరకు ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్ అనే నినాదంతో పట్టణ పరిధిలో శ్రమదానం కార్యక్రమం నిష్టతో నిర్వహించారు.
వివరాలు 2లో



## బాలలు నేరాల బాట పట్టకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

- బాలల రక్షణ, చెడు వ్యసనాల నివారణకు సమగ్ర కార్యాచరణ అవసరం..

- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్

02

# పట్టభద్రుల ఓటుతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

మొదటిపేజీ తరువాయి

ప్రతి మండలానికి ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించారు.

### పట్టభద్రు లే తొలి దెబ్బ కొట్టాలి

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండ వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపించారు. మేధావులు, విద్యావంతులు, యువత సమాజంపై సంపూర్ణ అవగాహనతో ఓటు వేస్తారని, అందువల్ల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం ఇవ్వాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మొదటి దెబ్బ పట్టభద్రుల నుంచే తగలడం ఖాయమని అన్నారు.

### ప్రతి మండలంలో హెల్ప్‌డెస్క్‌లు

పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు ప్రతి మండలంలో హెల్ప్‌డెస్క్ లను ఏర్పాటు చేస్తామని కిశోర్ కుమార్ తెలిపారు. గ్రామాల వారీగా పట్టభద్రు లను గుర్తించి ఓటు నమోదు చేసుకునేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైతే తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేస్తున్నారో వారితోనే ఫామ్–18 నింపించి పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని నాయకులకు సూచించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు.

### సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ తీసుకురావాలి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ తీసుకువస్తే బీఆర్ఎస్ నాయకత్వంతో మాట్లాడి ఎమ్మెల్సీ ఎన్నికల నుంచి తప్పుకునే విషయాన్ని పరిశీలిస్తామని కిశోర్ కుమార్ వ్యాఖ్యానించారు. బుల్లెట్ ట్రైన్‌ను సూర్యాపేట మీదుగా కాకుండా గుంటూరు మీదుగా తరలించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు కలిసి కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సూర్యాపేట జిల్లా మీదుగా బుల్లెట్ ట్రైన్ వెళ్లేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### ఇప్పటికైనా హామీలు అమలు చేయాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాజకీయ విమర్శలకు పరిమితమవుతోందని కిశోర్ కుమార్ ఆరోపించారు. ఇప్పటికైనా పిచ్చి ప్రేలాపల మాటలు మానుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వం తన పాలనపై దృష్టి సారించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని, నిరుద్యోగులు, విద్యావంతులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు, యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

### సిరిసిల్ల సభపై ఘాటు వ్యాఖ్యలు

సిరిసిల్లలో జరిగిన కాంగ్రెస్ సభపై కూడా మాజీ ఎమ్మెల్యే కిశోర్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ సభ దండయాత్ర మాదిరిగా కనిపించలేదని, దండుపాళ్యం బ్యాచ్ కలిసి యాత్ర చేసినట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. కేటీఆర్ పై గెలిచిన వ్యక్తికి మంత్రి పదవి ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేటీఆర్ కాలిగోటికు కూడా రేవంత్ రెడ్డి సరిపోరని ఆయన వ్యాఖ్యానించారు. కేటీఆర్ ప్రపంచంలోని ఏడు కంపెనీలకు సీఈఓగా పనిచేసిన ఉన్నత విద్యావంతుడని పేర్కొన్నారు.

### పట్టభద్రుల తీర్పు కీలకం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేధావులు, విద్యావంతులు, యువత తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించాలని కిశోర్ కుమార్ కోరారు. సమాజం, రాష్ట్ర రాజకీయాలు, ప్రభుత్వ పాలనపై అవగాహన ఉన్న పట్టభద్రులు ఈ ఎన్నికల్లో తమ తీర్పును ఓటు ద్వారా వెల్లడిస్తారని అన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు పట్టభద్రులను కలిసి ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఫామ్–18 ద్వారా తమ ఓటును నమోదు చేసుకునేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, గుజ్జ యుగంధర్ రావు, నేవూరి ధర్మేందర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మి నర్సింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు,ఆయా గ్రామాల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జిలు, మండలాల ముఖ్య నాయకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాలలు నేరాల బాట పట్టకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

మొదటిపేజీ తరువాయి

నల్లగొండ అక్టోబర్ 1,(ప్రజా జ్యోతి): బాలలు నేరాల బాట పట్టకుండా, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగేలా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. బాలల రక్షణ, బాల నేరాల నియంత్రణ, మత్తు పదార్థాల వినియోగం నివారణ, బాలల హక్కుల పరిరక్షణకు సమగ్ర కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో బాలల రక్షణ వ్యవస్థకు సంబంధించిన వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో బాలలు నేరాల వైపు మళ్లడానికి గల కారణాలు, చెడు వ్యసనాలకు గురికావడానికి దారితీస్తున్న పరిస్థితులు, నివారణ చర్యలపై చర్చించారు.

### బాలల సంక్షేమ పథకాలు అర్హులకు అందాలి:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలల విద్య, ఆరోగ్యం, సంక్షేమం, రక్షణ కోసం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి చిన్నారికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, కౌన్సెలింగ్, వైద్య, మానసిక సహాయం అందించడం ద్వారా వారిని నేరాలకు దూరంగా ఉంచవచ్చన్నారు.

### నేరాలకు దారితీసే కారణాలను గుర్తించాలి:

చిన్న వయస్సులోనే కొంతమంది పిల్లలు దొంగతనాలు, మద్యం, గంజాయి తదితర మత్తు పదార్థాలకు సంబంధించిన కార్యకలాపాలతో పాటు వివిధ నేరాల్లో పాల్గొంటున్నారని ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. జిల్లాలో సుమారు 130 మంది బాలలు వివిధ నేరాలకు సంబంధించిన కేసుల్లో భాగమైన నేపథ్యంలో వారి కుటుంబ, సామాజిక, ఆర్థిక, మానసిక పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపం, కుటుంబ సమస్యలు, పేదరికం, చెడు స్నేహాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, మత్తు పదార్థాల సులభ లభ్యత, పాఠశాలలకు దూరమవడం వంటి కారణాలపై దృష్టి సారించాలని సూచించారు.

### బాలల భవిష్యత్‌కు సమాజం బాధ్యత వహించాలి:

యూనిసెఫ్ సాంకేతిక సలహాదారు డాక్టర్ ఇసిదోర్ ఫిలిప్స్ మాట్లాడుతూ పిల్లలను హింస, దోపిడీ, బాల కార్మికత్వం, చెడు వ్యసనాలు, నేర ప్రవృత్తులు వంటి ప్రమాదాల నుంచి రక్షించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, అధికారులు, సమాజం సమష్టిగా బాధ్యత తీసుకోవాలన్నారు. బాలలు నేరాలకు పాల్పడినప్పుడు కేవలం శిక్షాత్మక చర్యలకే పరిమితం కాకుండా వారి కుటుంబ పరిస్థితులు, విద్య, మానసిక స్థితి, సామాజిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని బాల న్యాయ విధానాల ప్రకారం మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రమేష్, జడ్పీ సీఈఓ ప్రేమ్ కరుణ్ రెడ్డి, డీఎస్పీలు శివరాం రెడ్డి, రవి, శ్రీనివాస్ రావుతో పాటు విద్య, వైద్య ఆరోగ్య, పోలీస్, యువజన క్రీడలు, పంచాయతీరాజ్, బాలల రక్షణ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# 'మన పట్టణం - మన బాధ్యత ' అంటూ.... అధికారులు, ప్రజాప్రతినిధుల శ్రమదానం

మొదటిపేజీ తరువాయి

ఆర్డీవో ఎస్. రమణారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ , వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజా రెడ్డి ,సిఐ లు ఎం నాగభూషణరావు, జె. సోమనర్సయ్య, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బందితో పాటు వివిధ శాఖల అధికారులు స్వయంగా రోడ్లపై దిగి చెత్తను శుభ్రం చేసి నిజమైన ప్రజాసేవను చాటుకున్నారు. ఈ సందర్భంగా వ్యాపారులు, ప్రజలు తమ షాపుల్లో డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసుకోవాలని, చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా కేవలం మున్సిపల్ వాహనాలకే అందించాలని అవగాహన కల్పించారు. పట్టణ పరిశుభ్రత మనందరి ఉమ్మడి బాధ్యత. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను స్వచ్ఛంగా ఉంచుకుంటూ, ఇతరులకు కూడా అవగాహన కల్పిస్తూ మిర్యాలగూడను సమైక్యంగా క్లీన్ సిటీ - గ్రీన్ సిటీగా పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నా మన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో సముచిత గౌరవం

మొదటిపేజీ తరువాయి

బుధవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు ఆయన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ… నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇండ్ల' పథకం పేద కుటుంబాలకు కొండంత ఆసరాగా నిలుస్తోందన్నారు. సొంత ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబం యొక్క ప్రాథమిక హక్కుఅనే ఆశయంతో ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లను మంజూరు చేస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ప్రత్యేక చొరవతో హాలియా మున్సిపాలిటీ 9వ వార్డు శాంతినగర్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు సతీష్ (సత్యం) - యాదమ్మ దంపతులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ… ఉద్యమకారుడికి దక్కిన ఈ ఇల్లు కేవలం నివాసం మాత్రమే కాదని,వారి త్యాగానికి ప్రభుత్వం అందించిన గౌరవమని,వారి ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు,బొంగరాల ఏసురాజు, లబ్ధిదారులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

శుక్రవారం 02 అక్టోబర్ 2026

# పాడి రైతులకు బీఆర్ఎస్ పార్టీ పెద్దపీట మదర్ డైరీ డైరెక్టర్ సోమిరెడ్డికి సన్మానం

## - మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

**ఆలేరు అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)**

పాడి రైతులకు బీఆర్ఎస్ పార్టీ పెద్దపీట వేసిందని మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మదర్ డైరీ డైరెక్టర్ సోమిరెడ్డికి సన్మాన కార్యక్రమానికి వారు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల పక్షాన ఎల్లవేళలా దొంతిరి







సోమిరెడ్డి నిలబడ్డారన్నారు. రైతులంతా కెసిఆర్ వైపు ఎదురుచూస్తున్నాను అన్నారు. నాయకుని ఆలేరు నియోజకవర్గం నుంచి మంచి నాయకున్ని రైతులు ఎన్నుకున్నారన్నారు. కెసిఆర్ ముందు చూపుతోనే యాదాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయగా ప్రభుత్వం దానిని బొగ్గు సరఫరా చేయలేక ప్రభుత్వం మూత పడేసిందన్నారు. రైతాంగం కోసం పశుగ్రాసం త్రాగు సాగునీటి పై ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించాలన్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో నెలకొన్నది అన్నారు. ఏలినివో ప్రభావంతో బోర్లు అన్ని ఎండిపోయాయి అన్నారు. ఎన్నిక కావడం మదర్ డైరీ డైరెక్టర్ గా సోమిరెడ్డి ఎన్నిక కావడం రైతులు చేసుకున్న అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ వెంకటేష్, పార్టీ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జంగస్వామి, వార్డు సభ్యులు ధీరాల బాలశంకర్, బల్లపు సంపత్ కుమార్, బొంకూరి మల్లేష్, మాజీ ఎంపీటీసీ అంజయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేష్,నాయకులు శంకర్, రఘుపతి రెడ్డి, ఉప్పలయ్య, గుర్రాల బాలరాజు, ఎదునూరి భాస్కర్, జంగా పరశు రాములు, దూసరి గణేష్, నిడిగొండ శశిరేఖ, పారుపల్లి అరుణ, సొంటెం ప్రవీణ్, భాషెట్టి రాజు,శ్రీశైలం, యాదగిరి, సోములు, సంపత్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

# 50 కిలోల బియ్యం అందజేత

**ఆలేరు అక్టోబర్ 1 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఇటీవల మరణించిన ఎండి హుస్సేన్ కుటుంబ సభ్యులకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ గురువారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన విభాగం జనరల్ సెక్రెటరీ జింకల భరత్, పల్లె మహేష్, హరికృష్ణ చంద్రశేఖర్, వంశీ విష్ణు కార్తిక్ పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**వలిగొండ అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి న్యూస్):**




మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన తోటకూరీ నర్సింహ,చంద్రగిరి మత్స్యగిరి,పోలేబోయిన గంగయ్య,ఎలగందుల సుదర్శన్ లు ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందగా చికిత్స నిమిత్తం వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి తోటకూరి నర్సింహ 24 వేలు,చంద్రగిరి మత్స్యగిరి 60,000 వేలు,పోలేబోయిన గంగయ్య 26,000 వేలు,ఎలగందుల సుదర్శన్ 37 వేల రూపాయలు మంజూరైన చెక్కులను గురువారం స్థానిక సర్పంచ్ ఏర్పుల వెంకటేశం చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబటి సాయికుమార్ వార్డు సభ్యులు కాడిగళ్ల రామనర్సింహ,ఏర్పుల పద్మ యాదయ్య నాయకులు షేక్ రసూల్,పులిపలుపుల రాములు,గన్నెబోయిన నర్సింహ,కోలగాని యాదయ్య,కాడిగల్ల రవి,ఇంజమూరి నాగేష్,కాడిగల్ల లింగయ్య,ఇంజమూరీ నర్సింహ,దొంతి రమేష్,పులిపలుపుల శంకరయ్య,గోనె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటల్లో అదుర్స్.. ఆదర్శ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో ద్వితీయ స్థానం

**నల్లగొండ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

శాలిగౌరారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చాటుకున్నారు. దేవరకొండలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్-17 జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో ఆదర్శ పాఠశాలకు చెందిన బాలికల జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన పదో తరగతి విద్యార్థిని ఎస్.కె. నస్రిన్, తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎస్.కె. రెహానా బాలికల విభాగంలో నల్లగొండ జోన్‌కు ఎంపికయ్యారు. అలాగే పదో తరగతి విద్యార్థి పి. విజయ్ అండర్-17 బాలుర విభాగంలో నల్లగొండ జోన్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ తెలిపారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో క్రీడల్లో మరింత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లాస్థాయి పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులతో పాటు పీడీ మల్లేశ్‌ను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన
# ఆగండి.. ఆలోచించండి.. ధృవీకరించండి

**నల్లగొండ అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ మంత్‌లో భాగంగా గురువారం నకిరేకల్ పట్టణంలో ఫ్లాష్ వాక్ నిర్వహించారు. శాలిగౌరారం సీఐ






రాజశేఖర్ ఆధ్వర్యంలో నకిరేకల్ ఎస్ఐ వీరబాబు, పోలీసు సిబ్బంది, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థులు, యువత, ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిటల్ అరెస్ట్, క్యూఆర్ కోడ్, యూపీఐ, ఓటీపీ, నకిలీ ఉద్యోగాలు, పెట్టుబడులు, అనుమానాస్పద లింకులు, ఏపీకేలు, సోషల్ మీడియా మోసాలపై అవగాహన కల్పించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దని, ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్ వంటి రహస్య సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. సైబర్ ఆర్థిక మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, “ఆగండిఆలోచించండిధృవీకరించండి” అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని పోలీసులు సూచించారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01(ప్రజా జ్యోతి):**

దివంగత నాయకుడు,మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రజాసేవకు ప్రతిరూపంగా నిలిచారని పలువురు కాంగ్రెస్ నాయకులు కొని యాడారు.ఆయన ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని సూర్యాపేట పట్టణంలోని వాణిజ్య భవన్ చౌరస్తాలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన ప్రజా జీవితాన్ని,ప్రజల కోసం చేసిన సేవలను నాయకులు స్మరించు కున్నారు.పేదల సంక్షేమం, సామాజిక అభ్యున్నతి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం దామోదర్ రెడ్డి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోతు భాస్కర్,డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య,జిల్లా కాంగ్రెస్ నాయకుడు మొరిశెట్టి లక్షాది,మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి షఫీ ఉల్లా తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దళితులకు ఇచ్చిన మాట నెరవేర్చాలి

**- ఎమ్మార్పీఎస్ ఆలేరు మండలాధ్యక్షుడు కృష్ణ**

**ఆలేరు అక్టోబర్ 1 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు దళితులకు ఇచ్చినటువంటి హామీలు ఇంతవరకు నెరవేర్చలేదని ఇప్పటికైనా ఇచ్చిన మాట నెరవేర్చాలని ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు ముద్దేపాక కృష్ణ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు మోహన్ పిలుపుమేరకు పోస్టర్ ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్టోబర్ 5వ తేదీ యాదాద్రి భువనగిరి జిల్లాలో అడ్డగూడూరు నుండి భువనగిరి వరకు నిర్వహించే బైక్ ర్యాలీ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సంఘీ స్వామి,మండల ఇన్చార్జి బైరపాక సురేష్, లాజర్ శ్రీను విజయ్ రమేష్ ఎల్లయ్య అనిల్ సుదర్శన్ శివ ఇసాక్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఆహారంతో పోషకాహారం తీసుకోవాలి

**నల్లగొండ, అక్టోబర్ 1: (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

పోషణ మాసం సందర్భంగా శాలిగౌరారం మండలం మాధవరం కలాన్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం2లో పిల్లలు, తల్లులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాధవరం సర్పంచ్ తోటకూరి పరుశురాములు హాజరై పోషకాహారం ప్రాధాన్యతను వివరించారు. స్థానికంగా లభించే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంబాల హరీష్, వార్డు సభ్యుడు రాజుల శ్రీకాంత్, దాసరి మానస, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ డి.రాధ, హెల్పర్ సీహెచ్. పులమ్మ, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పోషణ పండుగలో భాగంగా వివిధ రకాల పోషకాహార పదార్థాలను ప్రదర్శించి, వాటి పోషక విలువలను వివరించారు.



# టీఎస్ఆర్ఎస్ పాఠశాలకు 10 ఫ్యాన్ల వితరణ రూ.20 వేల విలువైన ఫ్యాన్లను అందించిన సంకినేని కుటుంబం

**తుంగతుర్తి, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి):**

ప్రముఖ కాంట్రాక్టర్ సంకినేని కృష్ణారావు సతీమణి హేమలత జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో నీ టీఎస్ఆర్ఎస్ పాఠశాలకు రూ.20 వేల విలువైన 10 ఫ్యాన్లను వితరణ చేశారు. సంకినేని కృష్ణారావు మనవడు మన్వై బాబు చేతుల మీదుగా పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్‌కు ఫ్యాన్లను అందజేశారు.పాఠశాలకు గతంలో స్థలం అందించడంతో పాటు భవన నిర్మాణానికి సంకినేని కుటుంబం చేసిన కృషి అభినందనీయమని స్థానిక సర్పంచ్ మల్లెపాక సాయిబాబా అన్నారు. ప్రస్తుతం విద్యార్థుల సౌకర్యార్థం 10 ఫ్యాన్లను అందించడం ద్వారా విద్య పట్ల తమ కుటుంబానికి ఉన్న అభిమానం మరోసారి చాటుకున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్, పాఠశాల సిబ్బంది, స్థానిక ఉపసర్పంచ్ శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షుడు నారాయణదాసు, నాగరాజు, గాజుల మహేందర్, వార్డు సభ్యులు బొజ్జ యాదగిరి, నరేష్, నరసింహ, రాంబాబు, నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# చందుపట్లలో ముత్యాలమ్మ బోనాల పండుగలో పాల్గొన్న దైద రవీందర్



**నల్లగొండ అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దిగోజు లత వెంకటాచారి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీజేసీ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## ఉచిత మెడికల్ క్యాంప్

**మిర్యాలగూడ,అక్టోబర్ 01,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ పట్టణం లోని జీజేసీ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెడికల్ హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. జనయేత్రి ఫౌండేషన్ మరియు రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కామిశెట్టి సత్యనారాయణ సహకారంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి వాకర్స్‌తో పాటు పట్టణ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి 17వ వార్డు కౌన్సిలర్, ఎన్‌వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సహకారంతో జీజేసీ గ్రౌండ్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వాకర్స్‌తో పాటు పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించడం ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని అభినందించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కన్నెబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణ కాంత్ నాయక్ లు మాట్లాడుతూ పట్టణంలోని పేద ప్రజలు, వాకర్స్ ఆరోగ్యాన్ని కాపాడాలనే సంకల్పంతోనే ఈ క్యాంప్ ఏర్పాటు చేశామని, దీనికి సహకరించిన జనయేత్రి ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ మునీర్,





కామిశెట్టి సత్యనారాయణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో వివిధ వైద్య విభాగాల్లో నిపుణులుగా పేరుపొందినడాక్టర్లు బాలాజీ, నాగేశ్వరరావు,నాగు నాయక్,వికాస్, రాంబాబు,ప్రసాద్ నాయక్,మణికంఠ,నిఖిల్ శిబిరంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడమే కాకుండా, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించిన డాక్టర్లు, ల్యాబ్ అసిస్టెంట్లు, మెడిసిన్ అందించిన దాతలను, వారి సిబ్బందిని జీజేసీ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జానకిరామ్ రెడ్డి,వెంకట్ రత్నం, కోశాధికారి చిన వెంకన్న, కార్యదర్శులు పులి శ్రీనివాస్ గౌడ్, నామ రత్నకుమార్, డైరెక్టర్లు సక్రాం నాయక్, శ్రీను,సైదులు, మహేష్ రెడ్డి, రాధి రాజేశ్వరి, అశోక్, నాగరాజు కృష్ణ రెడ్డి అలాగే సభ్యులు ఇద్దయ్య, పిచ్చయ్య, హేమ్లు నాయక్, నాగు నాయక్,వెంకటేశ్వర్లు, శేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అనిల్ , బధ్య నాయక్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నోములలో శ్రమదానంలో పాల్గొన్న ఎంపీడీవో

**నల్లగొండ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నకిరేకల్ మండలం నోముల గ్రామంలో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని వీధుల్లో పిచ్చిమొక్కలను తొలగించి, రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఇ కార్యక్రమంలో ఎంపీడీవో బ్రహ్మచారి, సర్పంచ్ పొట్టబతుల జయమ్మ, పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, ఆరోగ్య సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎంపీడబ్ల్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కె ఎన్ ఎంలో ముగిసిన ప్రాంగణ ఎంపికలు

## 9 మంది కి ఉద్యోగాలు

**మిర్యాలగూడ, అక్టోబర్ 01,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజులపాటు హెటెరో ల్యాబ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ నియామక ప్రక్రియ గురువారం ముగిసింది. ఇందులో 9 మంది విద్యార్థులు






ఉద్యోగాలకు ఎంపికయ్యారు. నియామక ప్రక్రియలో అర్హత కలిగిన విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. విద్యార్థుల విద్యార్హతలు, నైపుణ్యాలు, కమ్యూనికేషన్ సామర్థ్యాలను పరిశీలించిన అనంతరం హెటెరో ల్యాబ్స్ ప్రతినిధులు వంశీ మాధవ్, అజయ్ ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. మొదటి రోజు రాత పరీక్ష, రెండవరోజు ఇంటర్వ్యూ నిర్వహించి అభ్యర్థుల సామర్థ్యాలను పరీక్షించారు. కళాశాలకు చెందిన 9 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ప్రధానాచార్యులు మల్గిరెడ్డి భీమార్జునరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కళాశాల తరపున వివిధ సంస్థలతో సమన్వయం చేసుకుంటున్నామని, ప్రస్తుత, పూర్వ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి క్యాంపస్ నియామకాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు భవిష్యత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కళాశాల ప్రాంగణ నియామకపు అధికారులు డా. పి.రవిందర్, పి.నాగరాజు, అధ్యాపకులు ఎల్లయ్య, లింగరాజు, ప్రవీణ్ రెడ్డి, తోటి విద్యార్థులు ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# ఎన్నో ఎస్ పి స్కాలర్‌షిప్ దరఖాస్తులకు అక్టోబర్ 31 వరకు గడువు

## విద్యార్థులు, విద్యా సంస్థలు దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలి

### - పటేల్ వంశి రెడ్డి




**అలేరు అక్టోబర్ 1 ప్రజా జ్యోతి**

నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ (ఎన్ ఎస్పుపి) ద్వారా 202627 విద్యా సంవత్సరానికి సంబంధించిన పలు స్కాలర్‌షిప్ పథకాల దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. పలు పథకాలకు విద్యార్థుల దరఖాస్తుల చివరి తేదీ అక్టోబర్ 31, 2026గా ఉంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు స్కాలర్‌షిప్ దరఖాస్తు కోసం ఇన్‌కమ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ తదితర అవసరమైన వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ వంశి రెడ్డి సూచించారు. ఎన్ ఎస్పుపి పోర్టల్‌లో విద్యార్థులు చేసుకున్న దరఖాస్తులను సంబంధిత పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు నిబంధనల ప్రకారం పరిశీలించి ఆమోదించాలని ఆయన కోరారు. దరఖాస్తులను అనవసరంగా పెండింగ్‌లో ఉంచుతున్న లేదా ఆమోదించని విద్యా సంస్థలపై అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎల్ ఎస్ పి దరఖాస్తులకు సేవలు అందుబాటులో ఎన్ఎస్ పి నమోదు, ఓటిఆర్ , స్కాలర్‌షిప్ దరఖాస్తు, దరఖాస్తు ప్రింట్ తదితర ఆన్‌లైన్ సేవలు వంశీ సి ఎస్ సి ఆన్లైన్ బ్యాంక్ , క్రాంతి నగర్, ఆలేరులో అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా అవసరమైన పత్రాలతో వెంటనే సంప్రదించి తమ ఎన్ యు ఎస్ పి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

# ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఎస్ఐఆర్

## - ఇంటింటికీ వెళ్లి నోటీసులు,పత్రాల స్వీకరణ- అత్యవసరమైతేనే ఆన్‌లైన్‌లో విచారణ

## - గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి

**సూర్యాపేట కలెక్టరేట్ అక్టోబర్ 01(ప్రజా జ్యోతి):**

ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఓటర్లను నోటీసులు,పత్రాల సమర్పణ కోసం ఎన్నికల కార్యాలయాలకు పిలవరాదని,బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) నేరుగా వారి ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేసి,అవసరమైన పత్రాలను ఇంటి వద్దే స్వీకరించాలని స్పష్టం చేశారు.గురువారం ఎస్ఐఆర్-2026,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఈఓ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.సూర్యాపేట సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.

### ఇంటింటికీ వెళ్లి ప్రక్రియ పూర్తి చేయాలి

ఎస్ఐఆర్ ప్రక్రియలో సాధారణంగా ఓటర్లను విచారణకు కార్యాలయాలకు పిలవరాదని సీఈఓ స్పష్టం చేశారు.అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే విచారణను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.కొత్త ఓటరు నమోదుకు ఫారం-6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.ఈఆర్ఓ కార్యాలయాల నోటీసు బోర్డులపై ఫారం-6, ఫారం-7 దరఖాస్తుల పెండెన్సీ, పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8తో పాటు పెండింగ్ నోటీసులకు సంబంధించిన




సమాచారాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు నిబంధనల ప్రకారం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

### గ్రాడ్యుయేట్ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని సుదర్శన్ రెడ్డి సూచించారు.వరంగల్-నల్గొండ-ఖమ్మం,మహబూబ్‌నగర్,రంగారెడ్డి,హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల పరిధిలో 31.10.2023ను అర్హత తేదీగా పరిగణించి అర్హులైన గ్రాడ్యుయేట్లను ఓటర్లుగా నమోదు చేయాలని తెలిపారు.గతంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన వారు కూడా ప్రస్తుత ప్రక్రియలో మరోసారి నమోదు చేసుకోవాలని సూచించారు.ఓటరు నమోదుకు సమర్పించే మార్కుల మెమో జిరాక్స్ ప్రతిని గెజిటెడ్ అధికారి ద్వారా ధ్రువీకరించి సమర్పించేలా అవగాహన కల్పించాలని తెలిపారు.




### పెండింగ్ దరఖాస్తులపై కలెక్టర్ సమీక్ష

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.పెండింగ్‌లో ఉన్న నోటీసులను బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి సంబంధిత ఓటర్లకు అందజేసి, అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించి పెండెన్సీని తగ్గించాలని సూచించారు.బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో ఇంటింటి పర్యటనలను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు పర్యవేక్షించాలని, ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్,డీఆర్ఓ ప్రేమ్‌రాజు,ఎన్నికల విభాగం అధికారులు రాజేందర్‌రెడ్డి,భరత్, రణధీర్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

## భువనగిరిలో ఫ్లాష్‌వాక్.. ప్రజా ప్రతిజ్ఞ

**భువనగిరి,అక్టోబర్ 1(ప్రజాజ్యోతి)**

సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ మంత్‌అక్టోబర్ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో గురువారం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఫ్లాష్‌వాక్, ప్రజా ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జరిగిన కార్యక్రమానికి డీఎస్పీ రవీందర్ నాయకత్వం వహించారు.కార్యక్రమంలో భువనగిరి టౌన్ సీఐ రమేష్, రూరల్ సీఐ చంద్రబాబు, ఎస్ఐలు అనిల్, లక్ష్మీనరసయ్యతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రెస్, మీడియా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమానికి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ఓటీపీ, పిన్, సీవీవీ, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, నకిలీ వెబ్‌సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు.సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని అధికారులు సూచించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు కలిసి సైబర్ నేరాల నివారణ, వ్యక్తిగత సమాచార భద్రత, డిజిటల్ సురక్షిత వినియోగంపై






ప్రజా ప్రతిజ్ఞ చేశారు."ఆలోచించి క్లిక్ చేయండి..ధృవీకరించి స్పందించండి..సురక్షితంగా ఉండండి" అనే సందేశంతో ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు.

# ఐదు లక్షల జీవిత బీమా మంజూరు

**ఆలేరు అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన మనోజ్ గుండెపోటుతో ఇటీవల మరణించగా సోమేశ్వర గుడి యాత్ర నివాసులో పనిచేసినటువంటి మనోజు ఎల్ఐసి లో పాలసీ చేసిన సందర్భంగా ఐదు లక్షల రూపాయలకు పాలసీ మంజూరు అయింది అతని భార్య శ్రీదేవి భారతీయ జీవిత బీమా సంస్థ బోనగిరి శాఖ వారు గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ బండ వీరమల్లయ్య కృషితో ఎల్ఐసి బీమా చెక్కు అందించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ బలరాం, ఏవో పురుషోత్తం డెవలప్మెంట్ ఆఫీసర్ డిఎస్ నాయక్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కాళీ మాత దేవాలయంలో భవాని దీక్ష మాలా ధారణ

**నార్కట్ పల్లి, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి):**

స్ఫూర్తి కాలేజీ దగ్గరగురిజ అశోక్ స్వామి నిర్మాణం చేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కాళీ మాత దేవాలయంలో భవానీ దీక్ష మాలాధారణ అలయ ప్రధాన అర్చకులు గురుస్వామి బ్రహ్మశ్రీ ఉత్తర పల్లి నరసింహచార్యులఆధ్వర్యంలో భవాని అర్ధ మండల దీక్ష మాలాధారణ వేయ్యడం జరిగింది. ఈ కార్య క్రమంలో గణపతి పూజ దీక్ష కంకణం అమ్మవారికి పంచామృతఅభిషేకం నూతన పట్టు వస్త్రాలు పూవ్వులతో అలంకరణ దీక్ష మాలలు ధరించి జైభవాని అని నినాదాలు చేశారు తరువాత తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్య క్రమంలో ఆలయ వ్యవస్థాపకులు గురిజ అశోక్ స్వామి గురుస్వామి నడింపల్లి శ్రవణ్ గురిజ రామచంద్రుడు క్రాంతి కుమ్మరికుంట్లయాదయ్య భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ బోనాల ఊరేగింపులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నల్లగొండ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగను పురస్కరించుకుని నిర్వహించిన బోనాల ఊరేగింపు కార్యక్రమంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల ఊరేగింపులో పాల్గొని అమ్మవారిని దర్శించు కున్నారు.అనంతరం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు సమర్పించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# గీత కార్మికులకు కాటమయ్య కిట్లు

**పెన్ పహాడ్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి):**



తాటి, ఈత చెట్లు ఎక్కే గీత కార్మికుల భద్రత, ప్రాణరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం 'కాటమయ్య రక్షా కిట్లను' అందిస్తోందని బీసీ సంక్షేమ శాఖ అధికారి గంట వెంకటేశం, అబ్కారీ సబ్ ఇన్స్పెక్టర్ చింతమల్ల ప్రవీణ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సత్య గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో గురువారం బీసీ సంక్షేమ శాఖ, అబ్కారీ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గీత కార్మికులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని తంగెళ్లగూడెం, అనాజిపురం, భక్తులపురం, అన్నారం గ్రామాలకు చెందిన గౌడ కులస్తులు ఈ శిక్షణకు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. సాంప్రదాయ పద్ధతుల్లో చెట్లు ఎక్కేటప్పుడు జరిగే ప్రమాదాలను నివారించేందుకు ఈ ఆధునిక రక్షా కిట్లు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ప్రతి గీత కార్మికుడు వీటి వినియోగంపై పూర్తి అవగాహన పెంచుకుని, ప్రాణభద్రతను సురక్షితం చేసుకోవాలని సూచించారు. అనంతరం కిట్లను ఎలా ధరించాలి, చెట్లు ఎక్కేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కార్మికులకు ప్రత్యక్షంగా ప్రదర్శించి అవగాహన కల్పించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, అబ్కారీ కానిస్టేబుల్ వసంత, గౌడ సంఘం నాయకులు, ప్రతినిధులు మడ్డి అంజిబాబు, గుణగంటి కృష్ణ, జగ్రిపోతుల కృష్ణ, వెంకన్న, అబ్బగాని కాశయ్య, శ్రీనివాస్ గౌడ్, కుక్కునూరు నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి..ఎంపీడీవో

**నూతనకల్, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలోని పంచాయతీ కార్యాలయాలలో నేటి నుంచి వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో భాగంగా గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సునీత తెలిపారు.. ఈ మేరకు ఆమే గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.. గ్రామాల అభివృద్ధికి కావలసిన పనుల ప్రణాళికలను ఏర్పాటు చేసి దాని ప్రకారం పనులను పూర్తి చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని అధికారులకు సూచించారు.. గ్రామ సర్పంచ్.. ఉప సర్పంచ్.. ఏపీఓలు గ్రామసభలో భాగం కావాలని పేర్కొన్నారు.. వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక ఉద్దేశం, విధానం, ప్రాధాన్యతలపై గ్రామస్థులకు అవగాహన కల్పించాలని కోరారు.. గ్రామపంచాయతీ పరిధిలో ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి అవసరమైన అంశాలను గుర్తించి, సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, గ్రామ అభివృద్ధికి ప్రజల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రాధాన్యతా క్రమంలో పనులను ప్రణాళికలో చేర్చనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు..



# అలుగు పోస్తున్న మల్లన్న చెరువు

**ఆలేరు అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో కష్టకాలంలో కరువు ఎద్దడి ఉన్న సమయంలో కూడా మల్లన్న చెరువు అలుగు పోయడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. గురువారం మండల పార్టీ అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ కరువు ఏర్పడిన సందర్భంగా నీళ్ల ఐలన్నగా పేరుగాంచిన బీర్ల ఐలన్న ఆలేరు నియోజకవర్గం రైతులు ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని నింపేందుకు ఇన్సారెన్సీ కాలువల ద్వారా ఆలేరు నియోజకవర్గం లో అన్ని చెరువులు నింపడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతుండడంతో ఆలేరు ప్రాంతం అంతా శేషశ్యామలం అవుతుందని ప్రజలందరూ రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సాగర్ రెడ్డి,మాజీ పట్టణ అధ్యక్షుడు ఎజాస్ ,గ్రామ శాఖ అధ్యక్షులు కల్లపు సుభాష్, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్, పిఎసిఎస్ డైరెక్టర్ వట్టిపల్లి శ్రీనివాస్, కంతి నాగరాజు, ఉట్కూరు సురేష్, భాస్కర్ రాఘవేంద్ర సురేందర్ రెడ్డి కుమార్ క్రాంతి నరేష్ కరుణాకర్ అందే అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# దామన్న మొదటి వర్ధంతి.. చిత్ర పటానికి పూలమాల

**నూతనకల్, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):**



మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మొదటి వర్ధంతిని గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ సందర్భంగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టైగర్ దామన్న మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఆయన మరణించి అప్పుడే సంవత్సరం కాలం గడిచిపోయిందని విషాదం వ్యక్తం చేశారు.. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా పని చేశారని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.. ప్రజల ఆదరణ పొందిన నాయకుడు దామన్న అని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగం సుధాకర్ రెడ్డి, సర్పంచ్ లు గుగులోత్ కృష్ణ నాయక్, పాండవుల లింగన్న, జటంగి నాగలక్ష్మి, గణేష్ యాదవ్, భూరెడ్డి సంజీవరెడ్డి, దరిపల్లి వీరన్న, ఇమ్మారెడ్డి మల్లారెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, ఉప్పుల పాపయ్య, నకిరేకంటి మధు, బంటు బద్రి, ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి, జటంగి గణేష్ యాదవ్, బంటు క్రాంతి, మేడిపల్లి అశోక్, కారింగుల రాజు, గంగయ్య, జహంగీర్, మహేష్, చంద్రు, సజ్జన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## బొబ్బలి శాంతి దశదిన కర్మ లో పాల్గొన్న నాయకులు

**నార్కట్ పల్లి, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి):**

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండల కేంద్రానికి చెందిన బొబ్బలి శాంతి దశదిన కార్యక్రమానికి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్  ఆమె చిత్రపటానికి పూలమానులు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏసబోయిన పవన్ కుమార్, ఏసబోయిన బద్రి ( ఫోటోగ్రాఫర్), బెల్లి వెంకటేశ్వర్లు, సట్టు సత్తయ్య, పర్రె పాటి యాదగిరి, మర్రి సత్తయ్య, పుల్లెంల లింగయ్య, దుబ్బాక శ్రీను యాదవ్, యానాల అశోక్ రెడ్డి, పాల్గొన్నారు.



## చేనేత సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం – ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

**హాలియా,అక్టోబర్1(ప్రజా జ్యోతి)**

చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి స్పష్టం చేశారు.అర్హులైన ప్రతీ చేనేత కార్మికుడికి 'చేయూత' పథకం ద్వారా పెన్షన్లు మంజూరయ్యేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.హాలియా పట్టణంలోని పద్మశాలి చేనేత కార్మికులు గురువారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలసి చేనేత కార్మికులకు పెన్షన్లు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు ఆధ్వర్యంలో ఐటీపాముల మురళీధర్ చేనేత కార్మికులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.పద్మశాలీల వినతిపై ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన చేనేత కార్మికులకు చేయూత పెన్షన్లు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత కరెంటు అర్హులందరికీ అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో గద్దె నాగరాజు,కొంగరి రవి, ఐటీపాముల శంకర్,హరిబాబు, నామిని ఆనందు,కర్నె బాలస్వామి,గంజి బాలస్వామి, కుకడాల రామకృష్ణ,కోట నరసింహ,కాకుమాను ముత్యాలు,రాపోలు మంగయ్య,గోలి రాజు,ఏలే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ టీచర్లకు ఘన సన్మానం..

**నూతనకల్, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి):**

భారతదేశ ప్రధాని నరేంద్ర  మోడీ జన్మదినం సందర్భంగా నిర్వహించే కార్యక్రమమైన సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని బిక్కుమల్ల, ఎర్రపహాడ్ గ్రామాలలోని అంగన్వాడి టీచర్లను బిజెపి మండల అధ్యక్షులు కప్పల హనుమంతు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మద్ది సంజీవరెడ్డి, కప్పల సత్తయ్య గౌడ్,గునగంటి లింగయ్య గౌడ్,గొడిశాల లింగయ్య గౌడ్,అంగన్వాడి టీచర్లు ఉమ,అనిత,మంజుల తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్పందనప్రజల కృతజ్ఞతలు

**గరిడేపల్లి,అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి బస్టాండ్‌లో మరమ్మ తు పనులు ప్రారంభించడంపై ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షు డు కొత్తపల్లి రవి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.గురు వారం కోదాడ ఆర్టీసీ డీఎంను కలిసి బస్టాండ్‌లో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి ప్రయాణికులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలని కోరారు 26 ఏళ్లుగా బస్టాండ్ సమస్యల తో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని,తాగునీరు, మరుగుదొడ్లు,కూర్చునే సదుపాయం,లైటింగ్ తదితర వసతులు కల్పించాలని కోరారు. ప్రజా సంఘాలు,అఖిలపక్షం, జైభీమ్ కమిటీ ఆధ్వర్యంలో పలుమార్లు అధికారులకు వినతులు అందించినట్లు తెలిపారు.రెండు వైపులా వెళ్లే బస్సులు బస్టాండ్‌లోకి వచ్చేలా మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నకిరేకంటి రవి, ఆలంపల్లి శేఖర్,కొత్తపల్లి పవన్, పాలరపు సాయి,నాగార్జున, మధు,నాగరాజు,వెంకటేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## పబ్బు రాజు గౌడ్‌కు మాతృవియోగం.. పలువురి పరామర్శ వజ్రమ్మ చిత్రపటానికి నివాళులు

**చౌటుప్పల్, అక్టోబర్ 1(ప్రజా జ్యోతి)**

మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌ఛార్జి పబ్బు రాజు గౌడ్ మాతృ మూర్తి పబ్బు వజ్రమ్మ మృతి పట్ల పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. దండు మల్కాపురంలోని వారి నివాసానికి అల్లాపురం సరళ మైసమ్మ దేవస్థానం కమిటీ ఛైర్మన్ అర్ధ వెంక రెడ్డి, మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి చేరుకుని వజ్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం తీవ్ర దుఃఖంలో ఉన్న రాజు గౌడ్‌ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అల్లాపురం గ్రామస్థులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని నివాళులర్పించారు.



## అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

**గరిడేపల్లి,సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):**

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు న్యాయం జరిగేలా లబ్ధిదారుల జాబితాను క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలిం చాలని కాచవారిగూడెం గ్రామ పంచాయతీ 4వ వార్డు సభ్యుడు జనిగెల నర్సింహారావు,5వ వార్డు సభ్యుడు తగుల్ల నర్సింహారావు, 7వ వార్డు సభ్యురాలు బరిగెల కల్యాణి,8వ వార్డు సభ్యుడు జాట్ల వెంకటేశ్వర్లు గ్రామ పంచా యతీ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు.నిజమైన నిరుపేదలు,సొంత ఇల్లు,భూమి, స్థిరచరాస్తులు లేని అర్హుల పేర్లను ఎల్-3 జాబితాలో,అర్హత లేని ఇతరుల పేర్లను ఎల్-1 జాబితాలో చేర్చినట్లు వార్డు సభ్యులు వినతిలో పేర్కొన్నారు. దీంతో నిజంగా ఇల్లు అవసర మైన పేదలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని తెలిపారు.గ్రామంలో సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలను గుర్తించి,వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రయోజనం కల్పించాలని కోరారు.లబ్ధిదారుల ఇళ్ల పరిస్థితి,భూములు,ఆస్తులు, కుటుంబ ఆర్థిక స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత ఆధారంగానే తుది జాబితా రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే రూపొందించిన జాబితాను మరోసారి సమగ్రంగా పరిశీలించి,అనర్హుల పేర్లు ఉంటే తొలగించి అర్హులైన పేదలకు అవకాశం కల్పించాలని కోరారు. అర్హత ఉన్నప్పటికీ జాబితాలో చోటు దక్కని నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఎంపికను పారదర్శ కంగా నిర్వహించి నిజమైన పేదలకు న్యాయం చేయాలని వారు కోరారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

**మునగాల అక్టోబర్01(ప్రజాజ్యోతి):**



మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామం లో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో నరసింహ పురం గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాతృమూర్తి వేమూరి సుగుణమ్మ నాలుగో వర్ధంతి పురస్కరించుకొని ఆశ్రమంలో ఉన్న అనాథలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. నేడు తన మాతృమూర్తి వర్ధంతి సందర్భంగా. అలాగే నేడు అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అనాథలకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అలాగే. స్వర్గస్తులైన. పూర్వీకులకు అలాగే పరమపదించిన వారి తల్లిదండ్రుల పేరున ప్రస్తుతం ఈ మహాలయ పక్షం లో వారి కుటుంబాలలో చనిపోయిన వారి పేరు మీద ఇలాంటి కార్యక్రమాలు చేయటం ద్వారా. వారి ఆత్మలకు శాంతి కలుగుతుందని. ప్రతి ఒక్కరు వారి వారి కుటుంబాలలో జరిగే వివిధ. కార్యక్రమాల సందర్భంగావారికి అందుబాటులో ఉన్న. అనాథ శరణాలయాలలో ఒక రోజు భోజన సదుపాయాలు కల్పించి. మానవత్వం చాటి. ఇతరులకు. ఆదర్శం గా నిలవాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ముడుంబై. సీతారామానుజా చార్యులు. బుద్ధి సాయి. ఆశ్రమం నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కెమికల్ పరిశ్రమలను తరలించాలి

## - రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి

## - చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట సీపీఎం మహాధర్నా

## - అంతమ్మగూడెం నుంచి 11 కి.మీ. పాదయాత్ర

## - 15 రోజుల్లో సమస్య పరిష్కరిస్తాం: ఆర్డీవో





**చౌటుప్పల్, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)**

పోచంపల్లి మండల పరిధిలోని అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాల పరిధిలో కొనసాగుతున్న కెమికల్ పరిశ్రమలను తక్షణమే మూసివేసి ఇక్కడి నుంచి తరలించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిశ్రమల వల్ల తీవ్రంగా నష్టపోయిన బాధిత రైతాంగానికి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందజేయాలని కోరారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం అంతమ్మగూడెం నుంచి చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం వరకు రైతులు, స్థానికులతో కలిసి 11 కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారు.

**అనంతరం చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట మహాధర్నా చేపట్టారు.**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమల నుంచి వెలువడుతున్న వ్యర్థ రసాయనాలు, పొగ కారణంగా పరిసర ప్రాంతాల్లో వాయు, భూగర్భ జలాలు విషతుల్యంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) నివేదికల ప్రకారం ఈ పరిశ్రమల నుంచి గాల్లోకి 12 రకాల ప్రమాదకర రసాయనాలు కలుస్తున్నాయని వెల్లడించారు. ఈ కలుషిత గాలిని పీల్చడం ద్వారా స్థానికులు క్యాన్సర్, కిడ్నీ సమస్యలు, నాడీ వ్యవస్థ రుగ్మతలు, చర్మవ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. విషపూరిత నీటి వల్ల పంటలు దెబ్బతిని వ్యవసాయం, పాడి పరిశ్రమపై ఆధారపడిన వృత్తిదారులు ఉపాధి కోల్పోయారని పేర్కొన్నారు. 2019 కమిటీ సూచనల ప్రకారం ఎకరానికి ఏడాదికి రూ. 52,000 చొప్పున పరిహారం అందించాలని, 2021లో పరిశ్రమల యాజమాన్యాలు కలెక్టరేట్‌లో జమ చేసిన రూ. 23 లక్షల పంట నష్టపరిహారాన్ని వెంటనే రైతులకు పంపిణీ చేయాలని జహంగీర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీల్లో స్థానిక రైతులకు అవకాశం కల్పించకపోవడం అన్యాయమన్నారు. కాలుష్య నష్టంపై శాస్త్రీయంగా రీ-సర్వే చేపట్టాలని, డిమాండ్లు పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ్మ మాట్లాడుతూ.. నిబంధనలు ఉల్లంఘిస్తున్న పరిశ్రమలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు, సమగ్ర ఆరోగ్య సర్వే నిర్వహించాలని కోరారు. ధర్నా అనంతరం నాయకులు ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో స్పందిస్తూ.. రాబోయే 15 రోజుల్లో రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంట నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసేందుకు రీ-సర్వే చేయిస్తామని, మిగిలిన సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు ప్రసాదం విష్ణు, బూరుగు కృష్ణారెడ్డి, గూడూరు అంజిరెడ్డి, కోట రామచంద్రారెడ్డి, గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్, ఎండీ పాషా, గడ్డం వెంకటేశ్, రాయగీర్ కిష్టయ్యలతో పాటు అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాల రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివీస్ ల్యాబ్స్ సౌజన్యంతో విద్యార్థులకు వైద్య పరీక్షలు, పుస్తకాల పంపిణీ

**చౌటుప్పల్, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)**

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం, అల్లాపురం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 'దివీస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్' ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. దేవలమ్మ నాగారం సర్పంచ్ సురుసు గౌరి, ఉప సర్పంచ్ అనుప్ రెడ్డి, వార్డు మెంబర్ అమరావతి ప్రారంభించిన ఈ శిబిరంలో సుమారు 240 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు జరిపారు. డాక్టర్ జయంత్ కుమార్, డాక్టర్ నరేష్‌తో పాటు ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్య బృందం సాధారణ, కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో గురువరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి దివీస్ సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం విద్యార్థులకు రూ. 1,69,796 విలువైన నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీపీసీ చైర్మన్ సుగుణమ్మ, ప్రధానోపాధ్యాయులు కె. నర్సింహా రెడ్డి, బాసగోని శ్రీరాములు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, దివీస్ ప్రతినిధులు బి. గోపి, జి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# ప్లాస్టిక్ రహిత పట్టణమే లక్ష్యం

**హాలియా,అక్టోబర్1(ప్రజా జ్యోతి)**

హాలియా పురపాలక సంఘ పరిధిలో నిషేధిత ప్లాస్టిక్ వినియోగంపై మున్సిపల్ అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని పలు వ్యాపార సముదాయాల్లో ప్లాస్టిక్ డిస్పోజబుల్స్,సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై రైడింగ్ చేపట్టారు. నిబంధనలను ఉల్లంఘించి ప్లాస్టిక్ విక్రయిస్తున్న, ఉపయోగిస్తున్న వ్యాపారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి,మానవ ఆరోగ్యానికి తీవ్ర విఘాతం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా జూట్,బట్ట సంచులను మాత్రమే వినియోగించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని, పట్టణంలో నిరంతరం ఈ తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ రవికుమార్,ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఖలీల్, అశోక్,వెంకటయ్య,శ్రీను సిబ్బంది పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య పరిరక్షకులకు....ఆరోగ్య పరీక్షలు, సేవా పత్రాలు

**మిర్యాలగూడ, అక్టోబర్ 01, (ప్రజాజ్యోతి):**

తొలికోడి కూసింది మొదలు.. పట్టణమంతా ఆదమరచి నిద్రపోయే వరకు... తమ ఆరోగ్యాలను లెక్కచేయకుండా... పట్టణ ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా.. మురికి కాలువలు శుభ్రం చేస్తూ.. చెత్తాచెదారాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే ఆరోగ్య పరిరక్షకులుగా ఉంటున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం స్వచ్ఛతాహి సేవ -2026 లో భాగంగా మిర్యాలగూడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు సఫాయి మిత్రుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వారి సేవలను గుర్తించేందుకు గురువారం సఫాయిమిత్ర సురక్ష ఏవం సన్మానం శివిర్ పేరిట ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఏ శిబిరంలో పురపాలక సిబ్బందికి పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులు అందజేశారు. ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులుగా ఉత్తమ సేవలందించిన వారిని ప్రశంసిస్తూ ప్రశంసా పత్రాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ పట్టణ పరిశుద్ధం కోసం, పరిసరాల



పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే సఫాయి కార్మికుల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కార్మికుడు తమ వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎస్ రమణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్,



కమిషనర్ నర్రా శ్రీజా రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై రవీంద్ర కుమార్ ఆగ్రహం

## - అభివృద్ధి, హామీలపై సమాధానం లేదు..

## - కేటీఆర్ ప్రశ్నలకు జవాబు లేదు.. వ్యక్తిగత విమర్శలే తప్ప!

**దేవరకొండ, అక్టోబర్ 01,(ప్రజా జ్యోతి) :**

సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు.ఎన్నికలు జరిగి దాదాపు మూడేళ్లు గడిచిపోయాయని, ఇంకా రెండేళ్ల సమయం మాత్రమే మిగిలి ఉందని అన్నారు. ఇంతకాలం పాలనలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన హామీలపై ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందన్నారు.సిరిసిల్లలో ప్రజాపాలన సభ నిర్వహించిన ముఖ్యమంత్రి.. రాష్ట్ర సమస్యలు, ప్రజలకు ఇచ్చిన హామీలు, అభివృద్ధి పనులపై స్పష్టమైన సమాధానాలు ఇవ్వకుండా కేటీఆర్‌ను, కేసీఆర్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. కేటీఆర్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా రాజకీయ విమర్శలకే పరిమితం కావడం ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమేనని విమర్శించారు.ప్రభుత్వం చేయబోయే పనులపై స్పష్టమైన కార్యాచరణను ప్రజల ముందు పెట్టాలని, ఇప్పటికే ఇచ్చిన హామీల అమలు పురోగతిపై ప్రజలకు సమాధానం చెప్పాలని రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు.

**ఫిరంగులు పేలుద్దాం గడీలను కూల్చుదాం**

వంటి వ్యాఖ్యలు ముఖ్యమంత్రి స్థాయికి తగినవి కావని అన్నారు. తెలంగాణ ఉద్యమం, ప్రజల పోరాట చరిత్రను గుర్తు చేసుకుని బాధ్యతాయుతమైన భాషను ఉపయోగించాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి గురించి అడిగితే సమాధానం లేదు.. హామీల అమలుపై ప్రశ్నిస్తే సమాధానం లేదు. కేటీఆర్ అడిగిన ప్రశ్నలకు జవాబు లేదు. కానీ వ్యక్తిగత విమర్శలు చేయడంలో మాత్రం ముఖ్యమంత్రి ముందుంటున్నారు. అని రవీంద్ర కుమార్ అన్నారు.రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులు, చేనేత కార్మికులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి ఒక వ్యక్తిని, ఒక కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని రాజకీయాలు చేయడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు.ప్రతిపక్ష నాయకులపై రాజకీయ విమర్శలు చేయడం కంటే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం, రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.కక్షసాధింపు రాజకీయాలను పక్కనపెట్టి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఆయన ముఖ్యమంత్రికి సూచించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని రవీంద్ర కుమార్ అన్నారు.





# డిండిలో గౌస్ ఈ పాక్ సంధల్ ఉత్సవం:

## - బిఆర్ఎస్ నాయకుడు వద్య రమేష్‌కు ఘనంగా ఆహ్వానం

**డిండి, అక్టోబర్, 01, (ప్రజా జ్యోతి) :**

నల్గొండ జిల్లా డిండి మండల కేంద్రంలో ఈ నెల అక్టోబర్ 8వ తేదీన నిర్వహించబోయే గౌస్ ఈ పాక్ సంధల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వద్య రమేష్ నాయక్ కి కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు.దేవరకొండలోని వద్య రమేష్ నివాసంలో కమిటీ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సంధల్ ఉత్సవ విశేషాలను ఆయనకు వివరించారు.ఈ ఆహ్వాన కార్యక్రమంలో డిండి ముఫ్తీ మైనారిటీ కమిటీ అధ్యక్షులు యంఎ.ఖలీమ్, సెక్రెటరీ యండి.షబ్బీర్, మైనారిటీ యూత్ అధ్యక్షులు యండి నజీర్, యండి హుస్సేన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఫైర్ మహమ్మద్, యండి బసీద్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకవీడు పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన డీఎస్పీ





**పాలకవీడు, అక్టోబర్ 1(ప్రజా జ్యోతి):**

పాలకీడు పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి వార్షిక తనిఖీలో భాగంగా గురువారం పరిశీలించారు. స్టేషన్ సిబ్బంది పనితీరు, కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణను సమీక్షించారు.గత మూడేళ్లలో నమోదైన హత్యలు, ప్రాపర్టీ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై నేరాలు, సైబర్ క్రైమ్, డ్రగ్స్ కేసులపై సమీక్ష నిర్వహించారు. పాలకీడు పరిధిలో మూడేళ్లుగా హత్య కేసులు నమోదు కాకపోవడంతో పాటు ప్రాపర్టీ నేరాలు తక్కువగా ఉన్నాయని ఇక్కడ ఎక్కువ గా బైక్, ట్రాన్స్ఫార్మర్ దొంగ తనాలు ఎక్కువగా ఉన్నట్లుగా గుర్తించామని వీటిని అరికట్టేందుకు ప్రజలలో కూడా అవేర్ నెస్ కల్పిస్తున్నామని డీఎస్పీ తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలను చైతన్య పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం మహ వీర్ అనే అనే కార్యక్రమం ద్వారా ప్రమాదానికి గురైన వ్యక్తిని సకాలంలో హాస్పిటల్ చేర్పించిన వ్యక్తికీ 25000 రూపాయల నగదు ప్రోత్సహకం ప్రకటించిందని,‘అరైవ్ అలైవ్’ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నామని, ప్రమాదాలు జరిగే హాట్‌స్పాట్‌లను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు, డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, మైనర్ లు బైక్ రైడ్ లపై కఠినంగా ఉండాలని, వారి పేరెంట్స్ కి అవగాహన లల్పించాలని సూచించారు, ఏ ఐ ద్వారా జరుగుతున్న మోసాలపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, 112ద్వారా ప్రజలు తక్షణ సహాయం పొందాలని, అక్టోబర్ నెలంతా సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని డీఎస్పీ వెల్లడించారు.

# దేవరకొండ పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యం

- రూ.80.17 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభం
- కాలనీల్లో పర్యటించి మౌలిక వసతులపై ప్రజలతో ఎమ్మెల్యే బాలు నాయక్ ఆరా
- పట్టణంలో రూ.20 కోట్లకు పైగా సీసీ రోడ్ల పనులు





**దేవరకొండ , అక్టోబర్ 01,(ప్రజా జ్యోతి) :**

పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.దేవరకొండ పట్టణంలోని 8వ వార్డులో రూ.80.17 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించారు. అనంతరం అదే వార్డులోని మరో కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును పరిశీలించారు.ఈ సందర్భంగా వార్డులోని వివిధ కాలనీల్లో ఎమ్మెల్యే పర్యటిస్తూ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు తదితర మౌలిక వసతులపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు.

**రూ.20 కోట్లకు పైగా సీసీ రోడ్ల పనులు**

దేవరకొండ పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రజల అవసరాలను గుర్తించి దాదాపు రూ.20 కోట్లకు పైగా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే పూర్తయిన పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని, మిగిలిన పనులను కూడా నాణ్యతతో త్వరగా పూర్తి చేస్తామని చెప్పారు.పట్టణం అభివృద్ధి చెందాలంటే రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు మెరుగ్గా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి దశలవారీగా అభివృద్ధి చేస్తామని హామీ కాలనీల్లో పర్యటించిన ఎమ్మెల్యే బాలు నాయక్.. ప్రజలతో నేరుగా మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు సూచించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణాలు, గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేవరకొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, వైస్ చైర్‌పర్సన్ జువెరియా తబస్సుం సమీర్, స్థానిక కౌన్సిలర్ కేతావత్ అజయ్ చంద్ర, మహమ్మద్ రయిస్, నజీరుద్దీన్ పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# 3న నల్గొండకు రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్..

- జర్నలిస్టులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు సోషల్ మీడియా పై శిక్షణ..

**నల్గొండ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి):**

రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి ఈనెల 3న నల్గొండ జిల్లా కేంద్రానికి రానున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ డివిజన్ పరిధిలోని జర్నలిస్టుల కోసం మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు సోషల్ మీడియా పై నల్గొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్న కృత్రిమ మేధ, సామాజిక మాధ్యమాలపై శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 3న ఉదయం 7 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి ఉదయం 9.30 గంటలకు నల్గొండకు చేరుకుంటారని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్‌కు తిరిగి వెళ్లనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.




# విద్యుత్ షాక్ తో రైతు మృతి

**చింతపల్లి అక్టోబర్ 01(ప్రజాజ్యోతి)**

విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన చింతపల్లి మండలంలో చోటుచేసుకుంది.ఎస్సై రామ్మూర్తి తెలిసిన వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని నెల్వలపల్లి గ్రామానికి చెందిన రైతు గజ్జల మల్లారెడ్డి(40) తండ్రి లచ్చిరెడ్డి తన పొలంవద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ మీద ఫీజు సరిచేస్తున్న తరుణంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కి గురికావడంతో గమనించిన కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు హాస్పిటల్ తరలించిగా చికిత్స పొందుతూ సెప్టెంబర్ 30న మృతి చెందినట్లు తెలిపారు.మృతుడి భార్య గజ్జల రాధిక పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు.



# ఘనంగా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం..

## - గంధం ఎత్తిన బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, గుమ్ముల మోహన్‌రెడ్డి

## - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాలతో ఉర్సు ఉత్సవాలు ఘనంగా ఏర్పాటు..

## - మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహణ...ఐక్యతకు ప్రతీకగా ఉర్సు ఉత్సవాలు..

**నల్గొండ అక్టోబర్ 1,(ప్రజా జ్యోతి):**

నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సమీపంలోని మదీనా మసీదులో సయ్యద్ షా లతీఫుల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్ రెడ్డి గంధం ఎత్తి ఉర్సు ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు రోజులపాటు జరిగే ఉర్సు ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు ఈ ఏడాది కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.గత 400 సంవత్సరాలుగా ఈ ఉర్సు ఉత్సవాలు కొనసాగుతున్నాయని తెలిపారు. నల్గొండ పట్టణంలో హిందూ, ముస్లింలు కలిసి మత సామరస్యానికి ప్రతీకగా ఐక్యతతో సయ్యద్ షా లతీఫుల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాలను నిర్వహిస్తున్నారని చెప్పారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఉర్సు ఉత్సవాల సమయంలో కొందరు ఇబ్బందులు కల్పించేందుకు ప్రయత్నిస్తున్న ప్పటికీ, వాటిని అధిగమించి ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ వంగూరి



లక్ష్మయ్య, కార్పొరేటర్లు ఇబ్రహీం, సమాద్, మాజీ కౌన్సిలర్ ఫసాద్ అలీ, బాబా మామిడి కార్తీక్, లింగస్వామి, వజ్జ రమేష్ తదితరులతో పాటు ఇనాందారులు, ముతవల్లీలు, సయ్యద్ సమీ ఉల్లా ఖాద్రి, సయ్యద్ తబ్రేజ్, ఉర్సు కమిటీ సభ్యులు, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.పట్టణంలోని క్లాక్‌టవర్ సమీపంలోని మదీనా మసీదులో సయ్యద్ షా లతీఫుల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్‌రెడ్డి గంధం ఎత్తి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు రోజుల పాటు జరిగే ఉర్సు ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు



తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాలతో ఈ ఏడాది కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సుమారు 400 ఏళ్లుగా కొనసాగుతున్న ఉర్సు ఉత్సవాలు నల్గొండలో హిందూ, ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్‌యాదవ్, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కార్పొరేటర్లు ఇబ్రహీం, సమద్, మాజీ కౌన్సిలర్లు ఫసాద్ అలీ, బాబా మామిడి కార్తీక్, లింగస్వామి, వజ్జ రమేష్, సయ్యద్ సమీఉల్లా ఖాద్రి, సయ్యద్ తబ్రేజ్, ఉర్సు కమిటీ సభ్యులు, ముతవల్లీలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# 6,9 తరగతుల ఎస్ ఏ-1 బాహ్యా మూల్యాంకనం రద్దు చేయాలి

**ఆలేరు అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)**




6,9 తరగతుల బాహ్యముల్యాం కనాన్ని  గాూూ తీవ్రంగా వ్యతిరే కిస్తుందని అందుకు నిరసన గా గురువారం ప్రతి పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన గళం వినిపి స్తున్నామని స్కూల్ అసిస్టెంట్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు పసుపులేటి నరేంద్రస్వామి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న విరామ సమయంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో సంఘాలన్నీ చర్చించాక మళ్ళీ ప్రయోగాలెందుకు అని, పైలట్ ప్రాజెక్ట్ అంటే ఒక మండలంలో  చేసి సక్సెస్ అయ్యాక చేసేది.. అయినా ఉపాధ్యాయులందరూ వ్యతిరేకించడానికి కారణం అర్థం చేసు కోకుండా మన విద్యార్థుల పరిస్థితి ఆలోచించకుండా నిర్ణయాలు తీసుకుంటే ఎలా అని అన్నారు.ఏదో ఒక దేశంలో చూసి అక్కడ పిల్లల పరిస్థితి, అక్కడ పాఠశాలల ఆకళింపు చేసుకోకుండా ఏదో చేసేయాలని ఆలోచనలో చేసే తొందరపాటు చర్య గానే భావించాల్సి వస్తుందని, ఎస్ ఏ 1 బాహ్య మూల్యాంకనం అనేది ఏ తరగతికి అవసరం లేదని, ఎస్ ఏ-1 కు బాహ్య మూల్యాంకనం ప్రభుత్వ పాఠశాలలను ఐ సి యూ లోకి నెట్టి వేయడమే అని అన్నారు.వెంటనే నిర్ణయాన్ని మార్చుకొని మూల్యాంకనాన్ని గతంలాగే నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి..

# అప్రమత్తతతోనే ఆన్‌లైన్ మోసాలకు అడ్డుకట్ట..

## - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ అక్టోబర్ 1 ,(ప్రజా జ్యోతి):**






సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నల్లగొండ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఎస్.ఆర్. జూనియర్ కళాశాలలో అవగాహన కార్య క్రమం, ఫ్లాష్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరింపులు, క్యూఆర్ కోడ్, యూపీఐ మోసాలు, ఓటీపీ, పిన్ దొంగతనాలు, నకిలీ ఉద్యోగాలు, పెట్టుబడులు, అనుమానాస్పద లింకులు, ఏపీకే ఫైళ్ల ద్వారా జరిగే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఓటీపీ, ఏటీఎం పిన్, యూపీఐ పిన్, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దన్నారు. గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయడం, అనుమానాస్పద ఏపీకేలను డౌన్‌లోడ్ చేయడం, తెలియని క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయవద్దని సూచించారు.సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, సకాలంలో ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు “ఆగండి - -ఆలోచించండి,నిర్ధారించుకోండి” అనే విధానాన్ని పాటించాలని, విద్యార్థులు, యువత తమ కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఎస్బీ సీఐ నాగరాజు, 2 టౌన్ సీఐ ఆది రెడ్డి, ఎస్ఐ సైదా బాబు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పాలనలో మోసపోని వర్గం లేదు

## - విద్యార్థులు, నిరుద్యోగులు, యువత, ఉద్యోగులు, రైతులు, వృద్ధులు, రిటైర్డ్ ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది.

## - గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నుంచే రేవంత్ రెడ్డి పతనం ప్రారంభమవుతుంది

**దేవరకొండ, అక్టోబర్ 01, (ప్రజా జ్యోతి) :**

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ఓటరు నమోదు కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకోవాలి. యువతను ఆకర్షించేందుకు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ, డీఏల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదుప్రతి బీఆర్ఎస్ కార్యకర్త తమ పరిధిలోని పట్టభద్రులను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు పూర్తయ్యేలా కృషి చేయాలి. తెలంగాణ ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని, భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుంది.అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో మోసపోని వర్గం లేదని వారు ఆరోపించారు.గురువారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన దేవరకొండ నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు సన్నాహక సమావేశంలో రవీంద్ర కుమార్ మాట్లాడుతూ....విద్యార్థులు, నిరుద్యోగులు, యువత, ఉద్యోగులు, రైతులు, వృద్ధులు, రిటైర్డ్ ఉద్యోగులతో పాటు అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు.రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ఓటరు నమోదు కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఒక కార్యకర్త ఉదయం రెండు గంటలు, రాత్రి రెండు గంటలు కేటాయించినా రోజుకు సుమారు 40 దరఖాస్తులు పూర్తి చేయవచ్చని తెలిపారు.యువత, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, కాలేజీ యాజమాన్యాలు కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని రవీంద్ర కుమార్ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే అవకాశం ఉందని





పేర్కొన్నారు.విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని రవీంద్ర కుమార్ ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా విద్యార్థులు, కళాశాలలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. సర్టిఫికెట్లు అందక ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాల విషయంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారని, పేద విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించిందని రవీంద్ర కుమార్ తెలిపారు. 2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను కేసీఆర్ ప్రభుత్వం చెల్లించిందని, తమ ప్రభుత్వ హయాంలో వేల కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించామని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై కొత్త విధానాన్ని ప్రకటించినప్పటికీ, గత సంవత్సరాల బకాయిల విషయంలో విద్యార్థులు, కళాశాలల్లో ఆందోళన కొనసాగుతోందని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిందని రవీంద్ర కుమార్ అన్నారు. యువతను ఆకర్షించేందుకు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ, డీఏల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.పీఆర్సీ విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన చర్యలు రావాల్సి ఉందని అన్నారు. 2026 మేలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారుల కమిటీని పీఆర్సీ నివేదికను తక్షణమే సమర్పించాలని ఆదేశించినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది.ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఓటరు నమోదు అత్యంత కీలకమని రవీంద్ర కుమార్ అన్నారు. ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త తమ పరిధిలోని పట్టభద్రులను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు పూర్తయ్యేలా కృషి చేయాలని సూచించారు.ఈ ఎన్నికలతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనం ప్రారంభమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు.తెలంగాణ ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని, భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని రవీంద్ర కుమార్ పేర్కొన్నారు.

# ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి...

### -టియుడబ్ల్యూజె - ఐజేయు యూనియన్ జిల్లా అధ్యక్షులు కోలా నాగేశ్వరరావు

**హుజూర్ నగర్ , అక్టోబర్1(ప్రజా జ్యోతి)**



ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని టియుడబ్ల్యూజె – ఐజేయు యూనియన్ జిల్లా అధ్యక్షులు కోలా నాగేశ్వరరావు కోరారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ...జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం చేపట్టే ధర్నా కార్యక్రమానికి సంఖ్యలో జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ రెండు న మహాత్మా గాంధీ జయం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారాని కి ఎంజి రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ కి సమస్యల కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా ఉంటూ, అక్షరమే ఆయుధంగా జీవనాన్ని కొనసాగిస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వహిస్తున్నాయని ఆరోపించారు. వృత్తిపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు సక్రమంగా అమలు కావడం లేదన్నారు.జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోయిందని, జర్నలిస్టుల హక్కుల రక్షణకై జర్నలిస్టులపై దాడులు నియంత్రించే విధంగా ప్రత్యేక చట్టం తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో యూనియన్ నాయకులు నూకల నరేందర్, పిల్లలమర్రి శ్రీనివాసు, బసవోజు శ్రీనివాస చారి, దినము కొండా శేషం రాజు, ఇందిరాల రామకృష్ణ, షేక్ జానీ పాషా, షేక్ నాగుల్ మీరా, ఆర్వి గౌడ్, ఇటి మళ్ల రామకృష్ణ, కోమరాజు అంజయ్య, దేవరం వెంకటరెడ్డి, పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు క్రిష్ణవేణి విద్యార్థులు

**రామన్నపేట అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన పలువురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. 28,29 తేదీలలో నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియం లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి హాకీ పోటీలలో పాల్గొని అండర్ 14, విభాగంలో ఎస్.ప్రణీత, వి. మానస, ఎం. శరణ్య, పి.అమరనాథ్, అండర్ 17 విభాగంలో పి. నిషిత, ఎస్. అక్షిత, పి. నితిన్ ఎంపికైనట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను, పి ఈ టి కల్పన ను కరస్పాండెంట్ తో పాటు ప్రిన్సిపాల్ బి. సురేష్, అకాడమిక్ డైరెక్టర్ జె వి ఎన్ ఎస్ మణి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



# వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

# హక్కులు,ఆరోగ్యం,ఆత్మగౌరవ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

## - సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజసఓ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01(ప్రజా జ్యోతి):**

వయోవృద్ధుల హక్కులు,ఆత్మగౌరవం,ఆరోగ్య భద్రతతో పాటు వారి సంక్షేమానికి ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా గురువారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.సమాజ నిర్మాణంలో,జిల్లా అభివృద్ధిలో వయోవృద్ధుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

### ఆరోగ్యం,ఆనందంపై దృష్టి పెట్టాలి

జీవితంలో కుటుంబ బాధ్యతలను పూర్తి చేసిన అనంతరం వయోవృద్ధులు మిగిలిన సమయాన్ని మానసిక ప్రశాంతత, ఆరోగ్యం, ఆనందం కోసం వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.తమకు సంతోషాన్ని ఇచ్చే కార్యక్రమాల్లో సమయం గడపడంతో పాటు స్నేహితులతో ఆత్మీయంగా మెలగాలని,సమాజంలోని ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యులుగా భావించే విశాల దృక్పథాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.ప్రతిరోజూ క్రమబద్ధమైన దినచర్యను పాటించాలని సూచించారు.ఉదయపు నడక,పుస్తకాలు,వార్తాపత్రికలు చదవడం,దైవచింతన,స్నేహితులతో ముచ్చటించడం వంటి అలవాట్లు ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని తెలిపారు.తమ జీవిత అనుభవాలను,విలువైన సూచనలను యువతకు అందించాలని కోరారు.



### వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణపై చట్టపరమైన రక్షణ

వృద్ధ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ఉద్యోగులైన పిల్లలపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వ నిబంధనలు,చట్టపరమైన వ్యవస్థలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.బాధిత తల్లిదండ్రులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తే,నిబంధనల మేరకు నిర్వహణ ఖర్చుల కోసం అవసరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. 'పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ యాక్ట్' ద్వారా వయోవృద్ధులకు చట్టపరమైన రక్షణ కల్పిస్తున్నట్లు వివరించారు. జిల్లాలో బీపీ,మధుమేహంతో బాధపడుతున్న వారి వివరాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా నమోదు చేసి, అవసరమైన మందులను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.కంటి,మోకాళ్ల శస్త్రచికిత్సలతో పాటు అవసరమైన చోట ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించేందుకు



వైద్య ఆరోగ్య శాఖ సిద్ధంగా ఉందన్నారు. సూర్యాపేటలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డే కేర్ సెంటర్ సేవలను వయోవృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నేటి తరం సాధిస్తున్న ప్రగతికి వయోవృద్ధులు వేసిన పునాదులే కారణమని కలెక్టర్ పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్లకు అవసరమైన రేషన్ కార్డులు, ఇతర స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు పంచాయతీ, మున్సిపల్ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి. రామారావు, అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డీఆర్డీఓ సన్యాసి, డీడబ్ల్యూఓ నరసింహారావు, డీఎంహెచ్ఓ వెంకటరమణ, డీసీహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, సీనియర్ సిటిజన్స్ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్‌కు బోడ స్వామి సన్మానం

**నల్గొండ అక్టోబర్ 1,(ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను నల్గొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ డీసీసీ చైర్మన్ బోడ స్వామి గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నల్గొండ జిల్లాలో ఎస్సీ డిపార్ట్మెంట్ కార్యకలాపాలు, పార్టీ కార్యక్రమాల్లో విభాగం నిర్వహిస్తున్న పాత్ర తదితర అంశాలపై బోడ స్వామి చర్చించినట్లు తెలిపారు. జిల్లాలో ఎస్సీ వర్గాల సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలవడం సంతోషంగా ఉందని బోడ స్వామి తెలిపారు.



## అంగన్వాడి కేంద్రాలు అమ్మ ఒడిలాంటివి....

## 8 వ వార్డు కౌన్సిలర్ కోలా ఉదయభాను ఉపేందర్...

**హుజూర్ నగర్ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)**



అంగన్వాడి కేంద్రాలు అమ్మ ఒడిలాంటివన్నీ గోవిందాపురం ఎనిమిదో వార్డు కౌన్సిలర్ కోలా ఉదయభాను ఉపేందర్ గారు అన్నారు.గురువారం పట్టణంలోని గోవిందపురం అంగన్వాడి కేంద్రంలో పోషణ్ అభియాన్ వారోత్సవాలు నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు చెందిన గర్భిణీలు, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం ప్రాధాన్యత, ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత పాటించాలన్నారు. . పోషకాహార లోపాన్ని నివారించేందుకు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో 9వ వార్డుల కౌన్సిలర్ ధనమ్మ, అంగన్వాడీ సూపర్వైజర్ నిర్మల, అంగన్వాడి టీచర్ చిలక బత్తిని శాంత, అంగన్వాడి కార్యకర్తలు తిరుపమ్మ, జీవమ్మ, శాంతరాజ్యం, ఆశా కార్యకర్తలు జ్యోతి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్‌లో కనకదుర్గ అమ్మవారి నవరాత్రుల సందర్భంగా కర్ర పూజ

**నల్లగొండ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నకిరేకల్ మున్సిపాలిటీ కార్యాలయం పక్కన శ్రీ దుర్గామాత యువసేన ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం కర్ర పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్య క్రమంలో మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



# రోడ్డు, డ్రైనేజీపై నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి..
# అక్రమ కట్టడాలను నిలిపివేయాలి..

## న్యూ సూర్యవంశీ కాలనీ వాసుల ఫిర్యాదు..

## విచారణకు ఆదేశించిన కమిషనర్.

**నల్గొండ అక్టోబర్ 1,(ప్రజా జ్యోతి):**

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ వార్డు న్యూ సూర్యవంశీ కాలనీ ముత్యాలమ్మ గుడి సమీపంలో రోడ్డు, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్‌పై జరుగుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు మున్సిపల్ అధికారులను కోరారు. ఈ మేరకు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

**కాలనీ వాసుల ఫిర్యాదు ప్రకారం..**

సుమారు 30 ఏళ్లుగా ప్రజల రాకపోకలకు వినియోగిస్తున్న రోడ్డును కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి ప్లాట్లుగా ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం అక్కడ షటర్ నిర్మాణాలు పనులు చేపడుతున్నారని తెలిపారు. నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతం కింద నుంచి సాగర్ తాగునీటి ప్రధాన పైపులైన్‌తో పాటు డ్రైనేజీ పైపులైన్ కూడా వెళ్తున్నట్లు పేర్కొన్నారు. నిర్మాణాలు పూర్తయితే ముత్యాలమ్మ గుడి సమీపంలోని రహదారి పూర్తిగా ఇరుకుగా మారి వాహనాలు, పాదచారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించి మురుగునీరు



నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. డ్రైనేజీ సమస్య కారణంగా దోమలు, ఈగలు పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఉందని తెలిపారు.కాలనీ వాసుల ఫిర్యాదుపై మున్సిపల్ కమిషనర్ స్పందించి అసిస్టెంట్ కమిషనర్‌కు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. దీంతో అధికారులు సమస్యపై విచారణ చేపట్టినట్లు కాలనీ వాసులు పేర్కొన్నారు. రోడ్డు, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్లను పరిశీలించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, సమాచార మార్పిడికి పోలీసు యంత్రాంగం సానుకూల స్పందన దేవరకొండ డీఎస్పీ శ్రీనివాస్ రావు




**దేవరకొండ, అక్టోబర్ 01, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ డివిజన్ పరిధిలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మరియు నేరాలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు జర్నలిస్టులకు చేరవేసేందుకు పోలీసు యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని దేవరకొండ డీఎస్పీ శ్రీనివాస్ రావు హామీ ఇచ్చారు. గురువారం దేవరకొండ పట్టణంలో డీఎస్పీ శ్రీనివాస్ రావును దేవరకొండ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై డీఎస్పీతో ప్రత్యేకంగా చర్చించారు.

**ప్రెస్ నోట్ ముఖ్య అంశాలు:**

జర్నలిస్టులకు ప్రాధాన్యత: సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, విధి నిర్వహణలో వారికి పోలీసుల సహకారం అవసరమని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కోరారు.

**క్రైమ్ సమాచారం క్షేత్రస్థాయికి:**

నియోజకవర్గ పరిధిలో జరిగే క్రైమ్ వివరాలను జర్నలిస్టులకు అధికారికంగా అందించే బాధ్యత పోలీసులపై ఉందని విజ్ఞప్తి చేశారు.

**డీఎస్పీ ఆదేశాలు:**

దీనిపై డీఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ... సమాజానికి మేలు చేసే జర్నలిస్టులతో కలిసి నడవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నియోజకవర్గంలోని అన్ని పోలీస్ స్టేషన్ల నుండి క్రైమ్ సమాచారం జర్నలిస్టులకు సకాలంలో అందేలా చూడాలని స్థానిక సీఐలు, ఎస్ఐలను ఆదేశిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో దేవరకొండ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం జెఎల్ఆర్, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, జాయింట్ కార్యదర్శి మహేష్, ప్రెస్ క్లబ్ సభ్యులు నాగిల్ల రవి, యాకస్వామి, రవి ప్రకాష్, జెట్టి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో గ్యాస్ ఏజెన్సీ లేదు - రోజూ 150 సిలిండర్లకు ఇబ్బంది

**చండూరు అక్టోబర్ 01(ప్రజా జ్యోతి):-**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో సొంత గ్యాస్ ఏజెన్సీ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపాలిటీగా మారి 7 ఏళ్లు అయినా నేటికీ గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటు కాలేదు.

**రోజుకు 150 సిలిండర్ల వినియోగం:**

చండూరు మున్సిపాలిటీ పరిధిలో రోజుకు సుమారు 150 గ్యాస్ సిలిండర్లు వినియోగం అవుతున్నాయి. 10 వార్డులు, చుట్టుపక్కల 16 గ్రామాల ప్రజలు చండూరుపైనే ఆధారపడి ఉన్నారు. కానీ ఏజెన్సీ లేకపోవడంతో ప్రజలు నల్గొండ, చిట్యాల నాంపల్లి, మర్రిగూడెం వెళ్లాల్సి వస్తోంది. కనీసం ఒక పేద కుటుంబం గ్యాస్ తీసుకోవడానికి ముందస్తుగా బుకింగ్ చేసుకుని ఒకరోజు మొత్తం గ్యాస్ కొరకు కేటాయించి గ్యాస్ రాకపోవడంతో తీరు ఇబ్బందులకు గురి అయ్యి గ్యాస్ కొరత వల్ల అదనపు చార్జీలు చెల్లించవలసి వస్తుందని ప్రజలు చెబుతున్నారు.మున్సిపాలిటీ కేంద్రంలో  హెచ్ పి/ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీని తక్షణమే మంజూరు చేయాలి. మున్సిపాలిటీలో గోదాముకు స్థలం కేటాయించాలి. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




# కోతులను తప్పించబోయి.. బైక్ బోల్తా

## ఫిర్యాదు మేరకు కేసు నమోదు

## చేసిన ఎస్సై తేజస్విని.

**నడిగూడెం, అక్టోబర్ 1 ,ప్రజా జ్యోతి:**

చెన్నకేశవాపురం గ్రామ శివారులో కోతులను తప్పించబోయి బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడిన ఘటనపై నడిగూడెం పోలీసులు కేసు నమోదు చేశారు. నర్సింహులగూడెం గ్రామానికి చెందిన బండి సత్యనారాయణ (60) సెప్టెంబర్ 30న మధ్యాహ్నం బైక్‌పై కూసుమంచి మండలం పెరికసింగారం గ్రామానికి వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. మార్గమధ్యలో కోతులు ఒక్కసారిగా అడ్డుగా రావడంతో వాటిని తప్పించబోయే క్రమంలో బైక్‌ను అదుపు చేయలేక రోడ్డుపై పడిపోయాడు.ఈ ప్రమాదంలో సత్యనారాయణ తలకు, మోకాళ్లకు, కుడి భుజానికి గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించడంతో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఎల్ఎస్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. సత్యనారాయణ బంధువు జ్యోతుల వీరబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై తేజస్విని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.